క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం



మరికల్: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సరస్వతి ఆలయ నిర్మాణానికి భక్తులు శనివారం నిర్వాహకులకు విరాళం అందజేశారు. నిర్మాణ పనులు కొనసాగుతున్న సరస్వతి ఆలయం వద్ద ఆంజనేయస్వామి భక్తులు రూ.11,116 నిర్వాహకులు దుబాయ్ రాములు, కృష్ణయ్యకు అందజేశారు. ఆలయ పనులు చివరి దశలో ఉన్నందున త్వరగా పనులు పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ఠాపన చేసి ఆలయాన్ని ప్రారంభిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కానుగంటి కృష్ణయ్య, దుబాయ్ రాములు, పుల్లయ్యగౌడ్, పురోషోత్తంరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కృష్ణచారి, నాగేష్, కొండారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో మాక్ అసెంబ్లీ



ధన్వాడ: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు శాసన సభస్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు పాత్రలు పోషించారు. అనంతరం ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఇలాంటి అనేక కార్యక్రమాలు కళాశాలల్లో నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.

కాస్మెటిక్ చార్జీలు పెంచడంపై హర్షం

మక్తల్: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం మెస్‌చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు పెంచడంపై సీఎం రేవంత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



దామరగిద్ద: మండలంలోని మల్‌రెడ్డిపల్లిలో గతనెల రోజుల క్రితం మృతిచెందిన కుమ్మరి భీమప్ప కుటుంబానికి గ్రామస్తుందరు కలిసి ఆర్థికసాయం అందించారు. భీమప్ప భార్య రేణుకకు రూ. 52600 నగదును అందజేశారు. గ్రామస్తుల సహాయానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు మాణిక్యప్ప, హన్మంతు, శివకుమార్, సాయిలు, బాలరాజ్, శ్రీనివాస్, వెంకటప్ప, తిమ్మప్ప, కిష్టప్ప అంజిలప్ప పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జోక్యం తగదు

దామరగిద్ద: ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రాజకీయ జోక్యం తగదని మాజీ ఎంపీపీ నర్సప్ప, దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంతో ఐకేపీ ఆధ్వర్యంలో 13కేంద్రాలు, పీఏసీఎస్ ద్వారా 3కేంద్రాలు కొనసాగేవన్నారు. ఇప్పటివరకు ఐకేపీ కేంద్రాలు ఏడు మాత్రమే ప్రారంభించారని మిగిలిన వాటిని ప్రారంభించడం లేదన్నారు. ఐకేపీ ద్వారా మహిళ సంఘాలు నిర్వహించే గడిమున్కన్‌పల్లి, పిడెంపల్లి, బాపన్‌పల్లి, కందెన్‌పల్లి, ఆశన్‌పల్లి కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేంద్రాల నిర్వహణలో రాజకీయ జోక్యం చేస్తే మహిళ సంఘాలతో ధర్నా నిర్వహిస్తామన్నారు.

వీధికుక్కల స్వైరవిహారం

మరికల్: మండలంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. శనివారం కన్మనూర్‌లో సాయంత్రం వీధికుక్కలు స్వైర విహారం చేయడంతో నలుగురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఆరుబయట చిన్నారులపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిక్షించిన వైద్యులు వెంటనే చికిత్సలు చేశారు. గ్రామంలో విచ్చల విడిగా తిరుగుతున్న కుక్కల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధన్వాడ: మండలంలో ని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి సిద్దార్థ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైె నట్లు శనివారం ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. ఈ నెల 2నుంచి 5వరకు మహబూబాబాద్‌లో జరిగే 68వ రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి జిల్లా తరపున ఎంపికైనట్లు తెలిపారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ పెద్ద చెరువులో చేపపిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు

మక్తల్: రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మక్తల్ పెద్ద చెరువులో ఎమ్మెల్యేతో కలిసి మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో వంద శాతం సబ్సిడీపై 40 వేల చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులు ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తుందన్నారు. అలాగే మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి వలలు, ఇతర పరికరాలు అందజేస్తామన్నారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానన్నారు. అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, జిల్లా చైర్మన్ కాంతికుమార్, ఎంపీడీఓ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గణేష్‌కుమార్, డైరెక్టర్లు హన్మంతు, నర్సింహులు, శివరామరాజు, అంజయ్య, చంద్రశేఖర్, శ్యాం, గోవర్ధన్, రవికుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య, అజయ్, విజయ్, గణేష్, రాకేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులను ఆదుకుంటాం.

ఊట్కూరు: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్స్ కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఆర్టిసన్స్ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. గత 18 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఇప్పటివరకు పర్మినెంట్ చేయడం లేదని తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగభద్రత కల్పించాలని వారు కోరారు. వినతిపత్రం అందించిన వారిలో జేఏసీ నాయకులు రమేష్, ఆంజనేయులు, రాఘవేంద్రగౌడ్, మహేశ్వర్‌రెడ్డి, రమేష్ గౌడ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి

నారాయణపేట రూరల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన 68వ ఎస్‌జీఎఫ్ అండర్ 14 కబడ్డీ జిల్లాస్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక అంశాలపై మక్కువ పెంచాలన్నారు. ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, క్రీడాకారులు చక్కటి ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీలను ప్రారంభించి బాల, బాలికల జట్లకు క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మంతు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు, పీడీలు రమణ, బాలరాజ్, వెంకటప్ప, వెంకటేష్, సాయినాథ్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మరికల్: మండల కేంద్రంలోని సొసైటీ వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ సదశివారెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవద్దని తెలిపారు. అలాగే శిథిలావస్థకు చేరిన సొసైటీ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకట్రాములు, సూర్య మోహన్‌రెడ్డి, వీరన్న, హరీష్, రామకృష్ణ, గోపాల్, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, రామకృష్టారెడ్డి, రఘు, నాగరాజ్ పాల్గొన్నారు.

చేనేత పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న హ్యాండ్లూమ్ అదనపు సంచాలకులు వెంకటేశం

నారాయణపేట: ప్రభుత్వ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లో శనివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు/కార్యదర్శులకు వివిధ చేనేత పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంఘాలు, రుణాల స్థితిగతులపై వారు చర్చించారు. చేనేత సంఘాలపై ఉన్న రుణాలను మాఫీ చేస్తే, ఆయా సంఘాలు మళ్లీ బలోపేతమవుతాయా? లేదా అనే చర్చించారు. సంబంధించిన మార్గదర్శకాలు త్వరలోనే సూచిస్తామని హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ అదనపు సంచాలకులు వెంకటేశం తెలిపారు. ఈ సదస్సులో రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ, మహబూబ్‌నగర్ ఏడీ బాబు, గద్వాల ఏడీ గోవిందయ్య, ఏడీఓలు, టెస్కో నుంచి రతన్ కుమార్, హిమాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి విద్యుత్ ఏఈగా బాల్‌రాజ్



మద్దూరు: కొత్తపల్లి మండల విద్యుత్ ఏఈగా పెద్దకోట్ల బాల్‌రాజ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేటలోని ఎస్‌ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ కోస్గికి బదిలీపై వచ్చారు. అక్కడి కొత్తపల్లికి పూర్తిస్థాయి అదనపు బాధ్యతలతో ఏఈగా కొనసాగనున్నారు. ఈ మేరకు.. కొత్తపల్లి పరిధిలోని విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు ఏఈని పూలమాల శాలువాతో సన్మానించారు. నూతనంగా ఏర్పడిన కొత్తపల్లి మండలంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని ఏఈ పేర్కొన్నారు.

స్నేహితురాలికి సన్మానం



నారాయణపేట రూరల్ : పట్టణంలోని గొడుగు గేరికి చెందిన శిరీష ఇటీవల డీఎస్సీ–2024లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడంతో తోటి మిత్రులు అభినందించారు. ఈ మేరకు తనతో కలిసి 2015–16 బ్యాచ్ ఓ ప్రైవేట్ స్కూల్‌లో టెన్త్ చదివిన తోటి స్నేహితులు శనివారం సాయంత్రం ఆమెను కలుసుకున్నారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శివాని, శ్రీయ, రాకేష్, సుజాయ్, నాగిరెడ్డి, శ్రావణ్, అజయ్, అనిల్, భాను పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

కోస్గి: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉంటుందని ఎంఈఓ శంకర్ నాయక్ సూచించారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం పదోతరగతి విద్యార్థుల చదువు సామార్థ్యాలను మరియు పాఠ్య ప్రణాళికను పరిశీలించారు. పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం నూతన ఏంఈఓను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఓ రాజేంద్రబాబు, కొత్తపల్లి ఏంఈఓ ఆంజనేయులు, పాఠశాల జీహెచ్ఎం కృష్ణగౌడ్‌తోపాటు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల బలోపేతానికి కృషిచేయాలి



తాగునీటి శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

నర్వ: ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు కృషి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు, జీహెచ్‌ఎం రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఇంజనీయర్ రాఘవేందర్‌రెడ్డి రూ. 1లక్షతో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధజల కేంద్రాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ మేరకు.. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రాఘవేందర్ రెడ్డి తెలిపారు. గంటకు ఐదువందల లీటర్ల నీటిని ఈ యంత్రం ప్యూరీఫైర్ చేసి స్వచ్ఛమైన నీటిని అందిస్తుందన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆర్. అయ్యన్న, చంద్రవధన్, జైపాల్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, విజయసింహారెడ్డి, శ్రీకాంత్, ఆంజనేయులు పాఠశాల ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం, రాజు, శ్రీశైలం, విజయ్‌కుమార్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి

మరికల్: రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీ చేసి సీఎం రేవంత్ తన మాట నిలబెట్టుకోవాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు లంబడి తిరుపతయ్య, కృష్టారెడ్డి అన్నారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా హైడ్రా వంటి డ్రామాలు ఆడుతుందని విమర్శించారు. ఇచ్చిన పథకాలు అమలు కాకపోవడంతో ఎమ్మెల్యేలు ప్రజల్లోకి రావడం లేదని ఆరోపించారు. వెంటనే రైతులకు రెండు లక్షలు మాఫీచేసి న్యాయం చేయాలన్నారు.

రైతుభరోసాను అందించాలి

నర్వ: రైతులకు అందించాల్సిన రైతు భరోసాను వెంటనే అందించి ఆదుకోవాలని రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించి మాట్లాడారు.. ప్రభుత్వం యాసంగి పంట ప్రారంభంలోనే రెండు సీజన్‌ల రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో రైతుకూలీ సంఘం నాయకులు, రైతులు తదితరులున్నారు.

సైబర్ నేరగాళ్లపై అవగాహన



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శివశంకర్



మాగనూర్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రయాణికులు, వాహనదారులకు పోలీసు ఆధ్వర్యంలో సైబర్ నేరగాళ్లపై శనివారం సాయంత్రం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికావొద్దని తక్కువడ్డికి లోన్ ఇస్తామని, వాట్సప్‌లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపొద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

దొంగతనలపై అప్రమత్తత అవసరం

అలాగే బస్సులలో ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, లగేజ్ బ్యాగులు విలువైన వస్తువులు, డబ్బులు, కిటికీల వద్ద కూర్చునప్పుడు బంగారు గొలుసులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ బాలయ్య, కానిస్టేబుల్ సంతోష్, ప్రయాణికులు పాల్గొన్నారు.

మాగనూర్: మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని షీటీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలిక విద్యాలయంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. మహిళలు వేధింపులకు గురైతే వెంటనే నంబర్‌కి 8712670398 లేదా డయాల్ 100కి సమాచారం అందించాలని తెలిపారు. వీటితో పాటు మరికొన్ని అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ టీం ప్రమీల, దేవి, ఎస్ఓ రాధిక, ఉపాధాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఊట్కూరు: ప్రభుత్వం ఈ నెల 6నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో దివ్యాంగులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని శనివారం సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బిజ్వార్ నరేష్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సర్వేలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 13వ నంబర్‌ను కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల పూర్తి వివరాలను సేకరిస్తుందని, సర్వే చేయడం ద్వారా రాష్ట్రంలో దివ్యాంగులు ఎంతమంది ఉన్నారని, తెలుసుకుని వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇంటి వద్దకు సర్వే చేయడానికి వచ్చిన సిబ్బందికి దివ్యాంగులు దగ్గరుండి పూర్తి వివరాలందించి సహకరించాలని ఆయన కోరారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ



పాఠశాలకు మైక్‌సెట్ అందిస్తున్న యువకులు

కృష్ణా: మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలకు శనివారం ఆ గ్రామానికి చెందిన క్రికెట్ అసోసియేషన్ యువకులు మైక్‌సెట్‌ను అందించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ ప్రతి రోజు ప్రార్థన సమయంలో ఈ మైక్‌సెట్‌తో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించి అందజేసినట్లు తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులు గ్రామానికి, బోధించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తెచ్చేవిధంగా నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, క్రికెట్ అసోసియేషన్ యువకులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు అభినందన

మద్దూరు: జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మద్దూరుకు చెందిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్టు అండర్–14 విభాగంతో విజేతగా నిలిచినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప శనివారం తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు సవిత, రఘు, సూర్యప్రకాష్ అభినందించారు.



విజేత ట్రోఫీని అందుకుంటున్న క్రీడాకారులు

మహాసభలను విజయవంతం చేయాలి



కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

మద్దూరు: మక్తల్ పట్టణంలో నేడు, రేపు నిర్వహించే సీపీఎం జిల్లా రెండో మహాసభలను విజయవంతం చెద్దామని పార్టీ మండల కార్యదర్శి అశోక్ తెలిపారు. శనివారం మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో మహాసభల కరపత్రాలను రైతులు, యువకులకు అందజేశారు. మండలంలోని అధిక సంఖ్యలో రైతులు, కూలీలు, యువతి, యువకులు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిలు, బాల్‌రాజ్, ఆకాష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోవర్ధన పూజ



హోమం నిర్వహిస్తున్న భక్తులు

మక్తల్: మండలంలోని పస్పుల సమీపంలో ఉన్న గోశాలలో భక్తిశ్రద్ధలతో గోవర్ధన పూజ నిర్వహించారు. మక్తల్‌కు చెందిన రాధకృష్ణ భట్, మోహన్‌భట్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించిన అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రాధకృష్ణ, బట్, రఘుప్రసన్నభట్, మోహన్‌భట్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బంగారం వ్యాపారులు

మరికల్: దొంగ బంగారం కొనుగోలు చేసిన ముగ్గురు దుకాణ వ్యాపారస్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని రెండురోజుల నుంచి విచారిస్తున్నారు. ఇటీవల మరికల్, నర్వ, మక్తల్, ధన్వాడ తదితర మండల కేంద్రాల్లో, గ్రామాల్లోని తాళం వేసిన ఇళ్లల్లో జరిగిన చోరీలో పట్టుబడ్డ దొంగను పోలీసులు విచారణ చేయగా దొంగలిచ్చిన బంగారాన్ని మరికల్‌లో ఓ బంగారం దుకాణం, నారాయణపేటలో రెండు దుకాణాల్లో విక్రయించినట్లు చోరీకి పాల్పడ్డ వ్యక్తి దుకాణాలను పోలీసులకు చూపించాడు. శుక్రవారం మరికల్‌లోని ఓ బంగారం వ్యాపారస్తుడిని, శనివారం నారాయణపేటలోని ఇద్దరు వ్యాపారస్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వారినుంచి వివరాలు సేకరించిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలియజేశారు.

ఆలయంలో భక్తి ప్రవచన

కృష్ణా: మండలంలోని తంగిడిలో దత్త బీమేశ్వర ఆలయంలో నేటినుంచి ఏడురోజుల పాటు ఆధ్యాత్మిక సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో భక్తి ప్రవచన నిర్వహిస్తుంటారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి దత్త పీఠాధిపతులు విఠలానంద సరస్వతి మహారాజ్‌తోపాటు నేరడగం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి హాజరవుతున్నట్లు తెలిపారు.

కాలినడకన శబరికి దీక్షాపరులు

ఆత్మకూర్: అయ్యప్పస్వామి సన్నిధికి శనివారం దీక్షాపరులు కాలినడకన పయనమయ్యారు. శనివారం ఆత్మకూర్ శివారులోని మల్లాపురం క్షేత్రంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మక్తల్‌కు చెందిన గురుస్వామి అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మూలమళ్లకు చెందిన బాబు గురుస్వామి 14వ సారి కాలినడకన శబరికి బయలుదేరారు.

జోనల్‌స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

మక్తల్: మండలంలోని సంగంబండలో శనివారం గురుకుల పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడాపోటీల్లో 116మంది విద్యార్థులు ఎంపికైనట్లు విశ్రాంత పీఈటీ గోపాలం తెలిపారు. వీరికి ఈ నెల 24 నుంచి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మింటన్, టెన్నికై ట్, అథ్లెటిక్స్, చెస్ క్రీడలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. వీరికివారం రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడంపై గోపాలంను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. పీఈటీలు శ్రీలత, వేదావతి, ఉపాధ్యాయులు కౌసల్య, నవనీత, ప్రియాంక, నందిని, శారద, లక్ష్మి, శ్రీలత, తిరుపతమ్మ పాల్గొన్నారు.

